విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 1 సెప్టెంబరు, 2024. 4 పేజీలు

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

జిల్లా ఉప విద్యాశాఖాధికారి గోపాల్

విశాలాంధ్ర -మర్రిపాడు: మర్రిపాడు మండల పరిధిలోని చుంచులూరు, కదిరి నాయుడు పల్లి, టి.ఎన్.పేట, బ్రాహ్మణపల్లి, కంప సముద్రం ఉన్నత పాఠశాలలను ఆత్మకూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి గోపాల్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు తనిఖీ చేసి, ఉపాధ్యాయులకు తగు సూచనలు,సలహాలు ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేననీ,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి రోల్ మోడల్‌గా ఉండాలని సూచించారు.తనిఖీ లో ఆయన దృష్టికి వచ్చిన పాఠశాలల్లోని పలు రకాల సమస్యలకు సామరస్యంగా పరిష్కార మార్గాలను చూపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఎంఆర్టీ కస్తూరయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 95శాతం పింఛన్లు పంపిణీ: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లా వ్యాప్తంగా 95 శాతం వరకు పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో శనివారం రోజునే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్లు ఆయన చెప్పారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ప్రక్రియ మొదలు కాగా, రాత్రి 7 గంటల సమయానికి 95 శాతం వరకు పింఛన్లను ప్రభుత్వ అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేసినట్లు ఆయన చెప్పారు. కోవూరు, నెల్లూరు,బుచ్చిరెడ్డిపాలెం, రాపూరు మండలాల్లో అత్యధికంగా 96 శాతంపైగా పింఛన్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఇంకావివరైనాపింఛన్లుతీసుకోని వారు ఉంటేవారందరికీ సోమవారం పింఛన్లను అందిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా నెల్లూరు నగరంలోని మూలపేట పొట్టి శ్రీరాములు బొమ్మ సమీపంలో కలెక్టర్ పింఛన్లు పంపిణీ చేశారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పునః ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా గతంలో ఆగిపోయిన అభివృద్ధి పనులన్నింటిని పునఃప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వరపురం ఇస్లాంపేటలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పునఃప్రారంభ పనులను మంత్రి ప్రారంభించారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.భూ గర్భ డ్రైనేజీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం రోడ్‌కట్టింగ్ మిషన్‌తో మంత్రి స్వయంగా పనులు ప్రారంభించారు. దీంతో అక్కడ ఉన్న వారంతా హర్షం వ్యక్తం చేశారు. ఏళ్లతరబడి ఆగిపోయిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మంత్రి నారాయణ చొరవతో పునర్జీవం వచ్చిందంటూ సంతోషించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ 2014-19లో తాను మంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరును స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దేందుకు రూ. 580 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేయించామన్నారు. అదేవిధంగా రాబోయే తరాల వారిని దృష్టిలో పెట్టుకుని నగరవాసులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు సంగం బ్యారేజి నుంచి మరో రూ. 550 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టులు కూడా గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 95 శాతం మేర పనులన్నీ పూర్తయ్యాయని, కేవలం 5 శాతం పనులు మాత్రమే ఉన్నాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజికి సంబంధించి గత ప్రభుత్వంలో కేవలం రెండు శాతం పనులు మాత్రమే చేశారని మండిపడ్డారు. మిగిలిన

2లో

జిల్లాలో టూరిజం అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: కేంద్ర ప్రభుత్వ టూరిజం ప్రాజెక్టు ప్రసాద్ స్కీం ద్వారా నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. శనివారం నెల్లూరు రూరల్ మండలంలోని నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని టూరిజం అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన టూరిజం ప్రాజెక్టు ప్రసాద్ క్రింద నరసింహ కొండలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కలెక్టర్ టూరిజం అధికారులను అడిగి తెలుసుకున్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎక్కడెక్కడ ఏయే అభివృద్ధి పనులు చేపట్టనున్నారో తెలుసుకున్నారు. ఆలయంలో రాగిపూత, శ్లాబు నిర్మాణ పనులు, అన్నదాన సత్రం విస్తరణ, భక్తుల విశ్రాంతి హాలు, టికెట్ కౌంటర్, క్లాక్ రూం, క్యూలైన్ల ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యం, ఆలయ సమీపంలోని దశావతారాల విగ్రహాల వద్ద పార్కుల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రసాద్ స్కీం ద్వారా ఆలయంలో అభివృద్ధి పనులకు రూ. 18.90 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టూరిజం ప్రాజెక్టు క్రింద ఆలయంలో అవసరమైన పనులకు తొలుత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భక్తులు, ఆలయ అర్చకులు, ట్రస్టుబోర్డు సభ్యులతో చర్చించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రధానంగా భక్తులకు అవసరమైన కనీస అవసరాలపై దృష్టిపెట్టి భవిష్యత్‌లో ఇబ్బందులు రాకుండా పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయంలో భక్తులకు నీటి సమస్య లేకుండా శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీం ద్వారా మంజూరు చేయనున్న నిధులను సద్వినియోగం చేసుకుని ఆలయంలో అభివృద్ధి పనులతో పాటు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని అధికారులకు సూచించారు. తొలుత ఆలయానికి విచ్చేసిన కలెక్టర్‌కు ఆలయ అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కలెక్టరు వెంట జిల్లా పర్యాటకశాఖ అధికారి శ్రీనివాసరావు, డిఇ వంశీకృష్ణ, ఆలయ ఈవో సుధీర్ తదితరులున్నారు.

తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో

జిల్లా నోడల్ ఆఫీసర్‌గా చీఫ్ జనరల్ మేనేజర్ ఆదిశేషయ్య

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: విద్యుత్ భవన్ లో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఈ. మాట్లాడుతూ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కె.ఆదిశేషయ్య చీఫ్ జనరల్ మేనేజర్‌ని నెల్లూరు జిల్లా నోడల్ ఆఫీసర్ గా నియమించడం జరిగింది.వారు ఈ రోజు సాయంత్రం నెల్లూరు చేరుకున్నారని తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారి తుఫానుగా మారే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మరియు దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని విద్యుత్ సిబ్బంది ప్రతి ఒక్కరిని నిర్దేశించిన హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మరియు సిబ్బందికి సెలవులను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలు పడుతాయని హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరు విద్యుత్ విషయాలలో జాగ్రత్తలు పాటించాలని తడిచేత్తో విద్యుత్ పరికరాలను తాక వద్దని ఎక్కడైనా పోల్స్ పడినా మరియు విద్యుత్ లైన్స్ తెగిపడినయని మీ దృష్టికి వస్తే వెంటనే సంబంధిత అధికారికి తెలియజేయవలని, రైతులు ఎవరు తడిచేత్తో మోటార్ స్టాటర్ ఆన్ చేయవద్దని తెలిపారు, తడిచేత్తో ఇంటిలో ఉన్న స్విచ్ బోర్డులను కూడా ముట్టుకోవద్దని తెలిపారు. జిల్లాలోని 7 విద్యుత్ డివిజన్లో ఏడు కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కంట్రోల్ రూమ్స్ 24 గంటలు పని చేస్తాయని ప్రతి ఒక్క కంట్రోల్ రూమ్ లో జూనియర్ ఇంజనీర్ ఉంటారని తెలిపారు. నాయుడుపేట డివిజన్ కంట్రోల్ రూమ్ నెంబర్ 7382623178, గూడూరు డివిజన్ నెంబర్ 7901036852, నెల్లూరు రూరల్ డివిజన్ నెంబర్ 9381815083, నెల్లూరు టౌన్ డివిజన్ నెంబర్ 7901642857, కోవూరు డివిజన్ నెంబర్ 8328082583, కావలి డివిజన్ నెంబర్ 7901056437, ఆత్మకూరు డివిజన్ నెంబర్ 7901056906 మరియువిద్యుత్ భవన్ లో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని 9440817468, ఓవరాల్ గా విద్యుత్ భవన్ నుండి నోడల్ ఆఫీసర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ పర్యవేక్షిస్తూ ఉంటారని తెలిపారు.

లోపలి పేజీలలో....

నాణ్యత లేకుండా పనులు చేస్తే విచారణ జరిపిస్తాం: సోమిరెడ్డి ......4లో

ఒక రోజు ముందే పింఛన్ల పండుగ: మంత్రినారాయణ ......4లో

ప్రజల మనస్సులో నిలిచిపోయే వ్యక్తి బాలయ్య : మంత్రి నారాయణ ......3లో

సర్వేపల్లి నియోజకవర్గంలో

పింఛన్ల పండగ: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : వెంకటాచలం మండలం చెముడుగుంట పంచాయతీ నక్కల కాలనీతోపాటు మనుబోలు మండలం బద్దెవోలు, వెంకన్న పాళెంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. వలంటీర్లులేకుండానే సచివాలయం ఉద్యోగులతోనే పింఛన్ల పంపిణీ జరుగుతోంది. ఈ రోజు సాయంత్రానికి 99 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి కాబోతోంది. మిగిలిన వారికి పంపిణీ సోమవారం పూర్తి చేస్తారు. అసలు సామాజిక పింఛన్ పథకాన్ని ప్రారంభించిందే తెలుగుదేశం పార్టీపెద్దాయన ఎన్టీఆర్ 30తో పింఛన్ పంపిణీ మొదలుపెట్టారు.ఆ తర్వాత 75కి, కాంగ్రెస్ ప్రభుత్వంలో 200కి, చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలోనే 1000కి, అనంతరం 2 వేలకు పెంచారు. నెలకు సుమారు రూ.2800 కోట్లకు పైగా పేదోళ్ల పింఛన్ల కోసం పంపిణీ చేయడం దేశంలోనే ఒక చరిత్ర మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కూడా త్వరలోనే అందుబాటులోకి రానుందిఎన్నికల సందర్భంగా కూటమి ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేయబోతున్నారు. ప్రతి సమస్యను పరిష్కరించి మేజర్పంచాయతీ అయిన చెముడుగుంటను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు - కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వల్ల జిల్లాలో వర్షాలు కురుస్తున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు విపత్తుల నిర్వహణ సంస్థ సెప్టెంబర్ మూడవ తేదీ వరకు భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసిన చేసిన దృష్ట్యా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.వర్షాల వల్ల ఎక్కడైనా సమస్యలు ఎదురైతే తక్షణ సహాయం కోసం ప్రజలు కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటుచేసినటోల్ ఫ్రీ నెంబర్ 0861-2331261 /1077 కు తెలియజేయాలన్నారు. కలెక్టరేట్లో 24గంటలు మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు కటాయించామన్నారు. జిల్లా అధికారులు కార్యాలయాల్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసుకుని జిల్లాలో ఎక్కడైనా వర్షాల వల్ల పంటలు గాని గాని,ఇతర నష్టాలుగాని సంభవించినట్లయితే ప్రతిరోజు కలెక్టరేట్కునివేదికలుపంపాలని కలెక్టర్ తెలిపారు.

గురుకుల బాలుర పాఠశాలలో
దంత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర -కావలి: PSR ట్రస్ట్ హాస్పిటల్ కావలి లోని ప్రముఖవైద్య నిపుణులు డాక్టర్. ప్రభాకర్ నాయుడు సలహా, సూచనలతో విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి బాష ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్ లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాల, నందు దంతవైద్య నిపుణులు డాక్టర్ వినయ్ వినోద్ బాబు పర్యవేక్షణలో ప్రిన్సిపాల్ శ్యామ్ సుధాకర్ ఆహ్వానము మేరకు విద్యార్థులకు దంతవైద్య పరీక్షలునిర్వహించి, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కార్యక్రమంజరిగింది. విద్యార్థులు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకొంటు, చదువుల విషయంలో శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి బాగా చదువు కొని అన్ని రంగాల్లో రాణిస్తూ, తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు, మంచిపేరు తేవాలని కోరారు. ప్రిన్సిపాల్ శ్యామ్ సుధాకర్ మాట్లాడుచు ఆశ్రమ పాఠశాలకు, డాక్టర్ ప్రభాకర్ నాయుడు దంత వైద్యులు వినయ్ వినోద్ బాబు, బాషను పంపి విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు, సలహాలు ఇచ్చినందులకు ధన్యవాద ములు తెలుపుతున్నామని తెలిపారు. పై కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల సిబ్బంది, వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాలతో అప్రమత్తం
మేయర్ స్రవంతి జయవర్ధన్



విశాలాంధ్ర -నెల్లూరు కార్పొరేషన్ : విష జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ ప్రజలకు సూచించారు. నెల్లూరులోని రామచంద్రాపురం ఎఫ్‌సిఐ కాలనీలో పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం మేయర్ సందర్శిం చారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడుతూ మారిన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నెల్లూరు నగరపాలక సంస్థ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: డాక్టర్ షరణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మంచి లక్ష్యంతో రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ షరణి తెలియజేశారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 10వడివిజన్‌లోషరణి టీడీపీ శ్రేణులతో కలిసి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ షరణి మాట్లాడుతూ ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా మొదట పెన్షన్‌ను పెంపుదల చేసి లబ్ధిదారులకు ఎంతో మేలుచేశారన్నారు. 10వ డివిజన్‌కు సంబంధించి 741 మంది పలు రకాల పింఛన్‌ను పొందుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్ నగదు పెంచి ప్రతి నెల ఒకటవ తేదీనే ఇంటింటికి వెళ్లి అందజేస్తున్నామన్నారు. పెన్షన్‌ను ఇస్తుండడంతో వారంతా చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు.ఇటీవల రీ ఓపెన్చేసిన అన్న క్యాంటీన్లతో ఎంతో మంది నిరు పేదలు మూడు పూటలు తక్కువ ధరకే కడుపు నిండా తింటున్నారని తెలిపారు. మంచి లక్ష్యంతో రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందని చెప్పారు. అందులో భాగంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సూపర్‌సిక్స్ పథకాల అమలు జరుగుతుందని, కాకపోతే కొంచెం సమయం పడుతుందన్నారు. నెల్లూరును మోడల్ సిటీగా మార్చేందుకు మంత్రి నారాయణ విశేషంగాకృషి చేస్తున్నారని షరణి తెలియజేశారు. ప్రజలందరికీ మేమున్నామని ఆమె భరోసా ఇచ్చారు.

మండలంలో సామాజిక పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో వితంతు వృద్ధాప్య దివ్యాంగ పింఛన్లు శనివారం పంపిణీ చేశారు. మండలంలో 4095 పింఛనర్లు ఉండగా 94 శాతం పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఈశ్వరమ్మ తెలిపారు. దాసరపల్లిలో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో వేకుజం నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేశారు. ఉదయగిరి పట్టణంలో కొండాయపాలెంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని కోళ్ల వీధిలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ తెలుగు యువత అధ్యక్షులు సయ్యద్ సందాని ఆలీ జాన్ ఇలియాజ్ వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పింఛన్ అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవోడి ఈశ్వరమ్మ, మాజీ ఏఎంసీ ఉపాధ్యక్షులు బొజ్జ నరసింహులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు కార్యదర్శులు వీఆర్వోలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను....

(మొదటి పేజీ తరువాయి)ఉంటే మూడు నెలల్లో అయిపోయి ఉండేవన్నారు. గత ప్రభుత్వం ఈబృహత్తరపథకాన్నిసర్వనాశనం చేశారని తెలిపారు. 427 కిలోమీటర్ల లైన్ వేయాల్సి ఉంటే 390 కిలోమీటర్లుటీడీపీ ప్రభుత్వంలోనేఅయిపోయిందని,మిగిలింది36కిలోమీటర్లేనని, అయితే దాన్ని కనీసం టచ్ కూడా చేయలేదన్నారు. చిన్నచిన్న పనులు కూడా చేయలేక గత ప్రభుత్వం చతికిలపడిందనిఆగ్రహించారు. ప్రజలకు ఉపయోగకరమైన ఈ పనులు ఎల్ అండ్ టీ కంపెనీవారితో మాట్లాడి ఆగిపోయిన పనులను పునఃప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు వారు గత ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదని చెప్పడంతో తాను వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించేలా రూ.15 కోట్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం, మరో రూ.3 కోట్లు తాగునీటి పథకం కోసం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి మీద నమ్మకంతో ఎల్ అండ్ టీ కంపెనీ వారు పనులు ప్రారంభిస్తున్నామని చెప్పినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు. ప్రణాళికబద్ధంగా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు ఆ నిధులను వెచ్చించనున్నట్లు మంత్రి చెప్పారు. కేంద్రమిచ్చిన రూ.5300కోట్లు నిధులకి మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వక జగన్ ప్రభుత్వం తీసుకురాలేకపోయింది. అలా ఎన్నో రూ.వేల కోట్లు వెనక్కిపోయాయని ఆగ్రహించారు. గత ముఖ్యమంత్రి ఇంటికే పరిమితం కావడంతో రాష్ట్రపరిపాలన అధోగతిపాలైందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం వేల కోట్ల నిధులను పోగొట్టిందని మండిపడ్డారు. గత ప్రభుత్వ నిర్వాహకంతో రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయిన నేపథ్యంలో కాస్త టైమ్ ఇస్తే... కూటమి ప్రభుత్వం అన్ని చక్కదిద్దుతుందని మంత్రి నారాయణభరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, 54 డివిజన్ ఇన్‌చార్జ్ జహీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, కమిషనర్ సూర్యతేజ, ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, టీడీపీముఖ్యనేతలు, తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి శృతి రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి రెడ్డి పుట్టినరోజు కార్యక్రమాన్ని మండలంలోని బ్రహ్మదేవంలో స్థానిక టిడిపి నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ నాయుడు మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భార్య అయిన సోమిరెడ్డి గత ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో తన మామ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలుపునకు విస్తృతంగా ప్రచారం చేయడం జరిగిందన్నారు. అలాగే అధికారంలోకి వచ్చాక కూడా ఆమె తరచూ నియోజకవర్గంలోని కొన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు ఎంతో చేరువ అవుతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గురవయ్య సాల ప్రాథమిక పాఠశాల పరిధిలో మొక్కలు నాటారు, అలాగే మహాలక్ష్మి గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కేక్ కట్ చేసి అందరూ ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అలిముత్తు, నాగేంద్ర, జయరామయ్య, శివ, సురేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర -కావలి : కార్యక్ర మంలో కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మరియు రాష్ట్ర పార్టీ కార్యదర్శి మలిశెట్టివెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పై కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సెప్టెంబరు ఒకటో తారీకు ఆదివారం అయినందున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఆగస్టు 31వ తారీఖునే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేపట్టారు. వాతావరణం అనుకూలించక పోయినా సచివాలయ సిబ్బంది సహకారంతో ఉదయం 6 గంటల నుండే పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు వార్డు ప్రధాన కార్యదర్శి సుందర్ శ్రీనివాస్ వార్డు కార్యదర్శి పసుపులేటి నారాయణ మరియు మాల్యాద్రి పాల్గొన్నారు.

టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలకు ఆహ్వానం

విశాలాంధ్ర -కావలి: ఎన్నో ఏళ్లుగా, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అధ్వాన్న స్థితికి చేరుకొని ఎంతో మంది వాహనదారుల ప్రాణాలను బలిగొన్న తుమ్మల పెంట రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం సెప్టెంబర్ 1వ తేదీ జరగనుంది.. నిర్లక్ష్యానికి అంతిమయాత్ర కడుతూ సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటలకు కావలి పట్టణంలోని తుమ్మలపెంట రోడ్డు భారత్ గ్యాస్ వద్ద నుండి తుమ్మల పెంట వరకు 9 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరుగుతుంది..ఈ పాదయాత్ర కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర గారు పాల్గొంటారు.. కావలి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు

ఎస్సైని కలిసిన టిడిపి ఎస్సీ సెల్ నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు రూరల్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మహేంద్ర నాయక్ ని ఈరోజు టిడిపి ఎస్సీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, వివి పాలెం తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి, ఉచ్చులూరి సుబ్బారావు, ఉచ్చులూరి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

Ground & 1st Floor, 31-31-21, SaiBaba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020

Case No.: O.A.727/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Canara Bank, Nellore Brindavanam Main Branch, D.No.15/276, Brindavanam, Nellore-524001, being represented by its Authorized Signatory,

AND

1. Sri Pedipina Nagaraju S/o (Late) Venkataiah
2. Smt. Pedipina Sireesha W/o Nagaraju
3. Smt. Chittiboyina Girija W/o Venkateswarlu

To,

D1. Sri Pedipina Nagaraju S/o (Late) Venkataiah, Hindu, aged about 43 years, residing at D.No. 3-1-968, Battivari Street, Settygunta Road, Stonehousepet, Nellore - 524002 (PAN No.ANJPP 29 020, Aadhaar No.8013 8441 8297).

D2. Smt. Pedipina Sireesha W/o Nagaraju, Hindu, aged about 41 years, residing at D.No.3- 1-968, Battivari Street, Settygunta Road, Stonehousepet, Nellore-524002 (PAN No.ANJPP29020, Aadhaar No.4771 8816 3305).

D3. Smt. Chittiboyina Girija W/o Venkateswarlu, Hindu, aged about 61 years, residing at D.No.3-1-968, Battivari Street, Settygunta Road, Stonehousepet, Nellore-524002 (PAN No.ASFPC4853), Aadhaar No.4771 8816 3305)

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, OA/727/2024 was listed before Hon'ble Presiding Officer/Registrar on 27.09.2024

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the saidApplication under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 23,60,748.21/- (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 34 of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest oversuch assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 27.09.2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Assistant Registrar
Debt Recovery Tribunal, Visakhapatnam

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- సామాజికవేత్త మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర -కావలి: సమాజంలో విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. కావలిలో ఆయన మాట్లాడుతూ రోజురోజుకు సమాజంలో వాయు కాలుష్యం, ధ్వనికాలుష్యం, జల కాలుష్యం పెరిగి ప్రతి ఒక్కరికి ఆరోగ్యం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పౌరు సమాజం అడవులను కాపాడుకొని విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షించు కోవాలని కోరారు. స్వచ్ఛమైన గాలి పీల్చుకొని ఆరోగ్యంగా జీవించడం కొరకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లను నియంత్రించి ప్లాస్టిక్ ను వినియోగం నివారించి గుడ్డసంచులు శుభకార్యాలు అయితే దోనెలు విస్తర్లు వాడుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తే ఆరోగ్య వంతమైనసమాజాన్ని నిర్మించుకొని వ్యాధులకు దూరంగా జీవించ వచ్చునన్నారు. దీని కొరకు పౌర సంఘాలు,అధికారులు నిరంతరం ప్రజలలో అవగాహన పెంచి పర్యావరణ పరిరక్షణకు మనందరం కృషి చేసి పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆకాంక్షను తెలిపారు.

ఒకరోజు ముందుగానే....

అవ్వ తాతలని పలకరించిన ప్రభుత్వం

విశాలాంధ్ర -కావలి: పొద్దు పొద్దునే 31న ఉషోదయ కిరణాల కన్నా ముందుగానే పింఛన్ సొమ్ము లబ్ధిదారుల చేతిలో పెట్టిన తెలుగుదేశం పార్టీ సర్కార్ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం ఆరు గంటల నుంచే గ్రామ గ్రామాన, వార్డు వార్డులో పించన్ పంపిణీ చేస్తున్న సచివాలయం సిబ్బంది, దగ్గరుండి ప్రతి లబ్ధిదారునితో ఆప్యాయతలు పంచుకుంటున్న పార్టీ కార్యకర్తలు, నాయకులు ఒకరోజు ముందే పింఛన్ సొమ్ము అందడంతో లబ్ధిదారులుఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఖలీల్ అహ్మద్‌ని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : నెల్లూరు నగర ఇన్చార్జ్ ఖలీల్ అహ్మద్ అనారోగ్యంతో మెడికవర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఖలీల్ అహ్మద్ క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత మరోసారి జెండా వీధిలోని ఆయన నివాసానికి వెళ్లి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. ఖలీల్ అహ్మద్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

తల్లి పేరు మీద ఒక చెట్టు

విశాలాంధ్ర - ఉలవపాడు : ఉలవపాడు లోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఉలవపాడు సిడిపిఓ అరుణ అధ్యక్షతన తల్లి పేరు మీద ఒక చెట్టు మన రేపటి కోసం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా ప్రాజెక్ట్ కార్యాలయంలో మొక్కను నాటి ఇదేవిధంగా ప్రాజెక్టు పరిధిలోని అన్ని సెక్టార్లలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తల్లి పేరు మీద ఒక చెట్టు రేపటి మనకోసం అనే ప్రాతిపదికన వీలైనంత మొక్కలు ఎక్కువగా నాటాలని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాలు కావాలని ఈ సందర్భంగా సిడిపి ఓ అరుణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు సూపర్వైజర్ అంజమ్మ కరేడు సూపర్వైజర్ నాగలక్ష్మి వీరేపల్లి సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి మరియు పలువురు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో పెద్దిశెట్టి వెంకట కిరణ్

విశాలాంధ్ర -రాపూరు : ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ 2వ తేది జన్మదిన సందర్భంగా ఆగస్టు 31 వ తేది శనివారం రాపూరులో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఎన్ ఆర్ఐ పెద్దిశెట్టి వెంకట కిరణ్ ఆధ్వర్యంలో రాపూరు ప్రభుత్వ హాస్పిటల్లో మొక్కలు నాటి అనేక సామాజిక కార్యక్రమాలు చేశారు. అనంతరం పిచ్చిరెడ్డి కాంప్లెక్స్ వద్ద కేక్ కటింగ్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ నాయకులు పూసల మల్లేశ్వరరావు, చక్క మనోహర్, లాయర్ నాగరాజు,రేపూరు నరసింహులు, బండి అశోక్ కుమార్, శ్రీపురం వినయ్, జనసేన నాయ కులు కార్యకర్తలు మరియు హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనస్సులో నిలిచిపోయే వ్యక్తి బాలయ్య : మంత్రి డాక్టర్ నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : చలన చిత్రరంగంలో నందమూరి బాలకృష్ణ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరు నర్తకీ సెంటర్‌లో భారీ కార్యక్రమాన్ని బాలకృష్ణ సేవ సమితి అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హాజరయ్యారు. భారీ జనసందోహం నడుమ కోలాహలంగా కార్యక్రమాన్ని ఇర్వహించారు. భారీ కేక్‌ను మంత్రి నారాయణ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ చలన చిత్రరంగంలో బాలకృష్ణ 50సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నెల్లూరు నర్తకి సెంటర్‌లో భారీ కార్యక్రమాన్ని నిర్వహించిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని మంత్రి అభినందించారు .తెలుగు ప్రజల మనస్సుల్లో నిలిచిపోయిన వ్యక్తి బాలకృష్ణ అని కొనియాడారు. నందమూరి తారక రామారావు తర్వాత అంతటి ఘనకీర్తిని బాలకృష్ణ గడించారన్నారు. సుదీర్ఘ సినీ ప్రస్తానంలో బాలయ్య ఎన్నో పాత్రలు పోషించి ప్రేక్షకులను, అభిమానులను అలరించారని అభినందించారు. ఓ వైపు సినీరంగం, మరో వైపు రాజకీయరంగం, ఇంకోవైపు అమ్మ పేరుతో క్యాన్సర్ హాస్పిటల్‌ను విజయవంతంగా అన్నింటిలో ముందుకు కొనసాగుతున్నారని కొనియాడారు. వరుసగా హ్యాట్రిక్ కొట్టిన ఎమ్మెల్యే, 50 ఏళ్లు సినీఫీల్డ్‌లో ఉన్న ఏకైక వ్యక్తి బాలయ్య బాబు అని తెలియజేశారు. సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, నారాయణ అండతో బాలకృష్ణ ముందుకెళుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బాలకృష్ణ అభిమానులు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

డెమో శ్రీనివాసరావు పదవీ విరమణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ మందిరము నందు డి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ మల్లి పెంచలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో శనివారం, బి. శ్రీనివాసరావు డెమోగా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకులు శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీ.హెచ్.పీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ శ్రీనివాస రావు నెల్లూరు డిఎంహెచ్ఓ కార్యాలయం నందు డెమోగా వచ్చిన అప్పటినుంచి ప్రభుత్వ కుటుంబ ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలన్నీ కూడా విజయవంతమవుటకు మమ్మల్ని భాగస్వామ్యం చేశారని, వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.పి ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, ఆర్ఎంపి గౌస్ బాషా పాల్గొన్నారు.

వినాయకుని మండపాలకు అనుమతి తప్పనిసరి: సీఐ

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆత్మకూరు సీఐ గంగాధర్ శుక్రవారం తనకీ చేసి రికార్డులు పరిశీలించి సిబ్బంది పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సాధారణ తనిఖీలో భాగంగా మర్రిపాడు పోలీస్ స్టే షన్ రావడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రాబోయే వినాయక చవితికి పోలీస్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకొవాలని మండపాలు పెట్టే వారు కమిటీగా ఏర్పాటు చేసుకొని కమిటీ మెంబెర్స్ స్థానిక పోలీస్ స్టేషన్‌కు అర్జీని తీసుకొని వస్తే పోలీస్ అధికారి పరిశీలించి సర్కిల్ పోలీస్, డీఎస్పీ ఆఫీస్ కు పార్వాడ్ చేస్తారని చేస్తారని చెప్పారు. అలాగే వినాయకుని మండపాలు ఏర్పాటు చేసినప్పటి నుండి నిమజ్జనం వరకు పూర్తి వివరాలు కమిటీ మెంబెర్ లు ముందుగానే తెలపాలని చెప్పారు.అదేవిధంగా మైక్, ఎలక్ట్రిసిటీ పర్మిషన్ కోసం చలనా కట్టాలని, ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషం గా జరుపుకోవాలని అన్నారు. డీజే, డాన్స్ ఫోగ్రామ్ మరియు పాటకచేరి నిషేదించినట్లు, ఇటువంటి ఏర్పాట్లు ఎవరూ చేసుకొని డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. ఒకవేళ అలాంటి ప్రయత్నాల్లో ఉంటే ముందుగా పోలీసు వారిని సంప్రదించాలని తెలియజేశారు.సీఐ వెంట ఎస్సై శ్రీనివాస రావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల బిజెపి నాయకులు ప్రధాన కార్యదర్శి ఇరగరాజు వెంకయ్య, ఎస్సీ సెల్ నాయకులు కామంచి వెంకయ్య ,బిసి సెల్ ఉపాధ్యక్షుడు ముప్పవరం చిన్న తదితరులు ఎస్సై రాకేష్ ను శనివారం కలిసి బొకే శాలువాతో సత్కరించారు. వీరియంట ఉప్పు చక్రి మణి ,చేవూరు శివ,ఏ పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో చీరల పంపిణీ

విశాలాంధ్ర -కావలి: జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకల్లో భాగంగా ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ నందు నియోజకవర్గ వీర మహిళా కందుల లక్ష్మి కవిత ఆధ్వర్యంలో శానిటేషన్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న మహిళలకి చీరలు పంపిణీ చేయడం జరిగింది. గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఎంతోమంది బాగా లేకుండా వచ్చిన వాళ్ళకి సేవలు చేస్తున్నందుకు వాళ్లకి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా చీరలు ఇవ్వటం చాలా ఆనందదాయకంగా అనిపించింది. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ మహిళలు కోరుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో సానిటరీ సిబ్బందికి చీరలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, హాస్పిటల్ డైరెక్టర్ పోబ్బ సాయి విటల్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ నియోజకవర్గం అధ్యక్షులు ఆలా శ్రీనాథ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ గాదంశెట్టి రవికుమార్, సానిటరీ డిపార్ట్మెంట్ హెడ్ రాగిణి, వీర మహిళలు భవాని, ఆలా మాధురి, శిరీష, జనసేన నాయకులు గుంటుపల్లి కృష్ణయ్య, నాని, మహేంద్ర, రాము,పవన్,భాస్కర్, జనసేన నాయకులు వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

లక్ష్మి నరసింహ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

ఆదాయం రూ 9.75.538

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: అయ్యవారిపల్లి పంచాయతీ వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ కి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు విచ్చేసినారు భక్తుల ద్వారా స్వామివారికి ఆదాయం రూ 9.75.538 లు వచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఉప కమిషనర్ కేవీ శ్రీనివాసరావు తెలియజేశారు.

సకాలంలో పింఛన్ల పంపిణీ -లబ్ధిదారులలో ఆనందం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ఒకరోజు ముందే పెన్షన్ పంపిణీ చేయడం వల్ల లబ్ధిదారుల్లో ఆనందం వెల్లువిరిసింది . ఒకటో తారీకు ఆదివారం కావడంతో 31 వ తారీకు శనివారం రోజునే పింఛన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ పింఛన్ పంపిణి కార్యక్రమంలో వార్డు నాయకులు పులి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఒక రోజు ముందే పింఛన్ల పండుగ: మంత్రినారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పేదల లోగిళ్ళలో పింఛన్ల పండుగ ఒకరోజు ముందే వచ్చినందుకు సంతోషంతో ఉన్నారని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నగరంలోని ఎన్టీఆర్ నగర్, రాయపు పాలెంలోఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. వివిధ రకాల పింఛన్లను అందుకుంటున్న వారి ఇంటింటికి వెళ్లి మంత్రి నారాయణ పింఛన్ అందిస్తూ ఆయా కుటుంబాల సంతోషంలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో పింఛన్లను అందించే ప్రభుత్వ ఉద్యోగులను ఇబ్బంది పెట్టకుండా, అదే సమయంలో సామాజిక పింఛన్లు అందుకునే వారికి ఆలస్యం కాకుండా ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టవలసిందిగా ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఒకరోజు ముందుగా పింఛన్ రావడంతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని వారి సంతోషంలో తాను కూడా భాగస్వామినైనందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మేయర్ తాళ్లపాక అనురాధ తదితరులు పాల్గొన్నారు.

జోరు వర్షంలో పింఛన్ల పంపిణీ

- 12వ వార్డు అరుంధతీయవాడలో పింఛన్‌ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి: కావలి నియోజకవర్గంలో తెల్లవారుజాము నుండే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జోరు వర్షంలో సైతం జరుగుతుంది. శనివారం కావలి పట్టణం 12వ వార్డు అరుంధతీయ వాడలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. జోరు వర్షంలో సైతం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను ఎమ్మెల్యే అందజేశారు. వర్షంలో సైతం పింఛన్ల పంపిణీ చేస్తున్న అధికారులను, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడోసారి పింఛన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సాయి రామ్, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టీడీపీ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, వార్డు నాయకులు దావులూరి దేవ కుమార్, అక్కిలగుంట సూర్య ప్రకాష్, హరి నారపరెడ్డి, పోట్లూరి శ్రీనివాసులు, మందా రమేష్, బొమ్మా రమణయ్య, వంశీ, సింగయ్య, ఎమ్మెస్, పర్వతరెడ్డి వేణు, జలదంకి శ్రీను, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన

విద్యార్థి అభినందించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పంజాబ్ రాష్ట్రంలోని జలందర్‌లో సెప్టెంబర్ 9 నుంచి జరగబోవు జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన కృష్ణ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి సబ్బి జస్వంత్ ను నెల్లూరు వహాబ్ పేటలోని కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభినందించిసహకారం అందించారు. జాతీయ హాకీ క్రీడల్లో పాల్గొనిజిల్లాకుమంచి పేరు తీసుకురావాలని చంద్రశేఖర్ రెడ్డి సూచించారు.

ప్రభుత్వ స్థలాలలో లేఅవుట్లు వేసినవారిపై చర్య తీసుకోవాలి: సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ప్రభుత్వ స్థలాలుఆక్రమించి లేఔట్ వేయడంఅధికారులు నిర్లక్ష్యంసిపిఐ నాయకులు షానవాజ్ అన్నారు. నారాయణరెడ్డి పేట ఒకటో డివిజన్లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూరల్ నియోజక వర్గం లోని ఒకటో డివిజన్ ప్రాంతంలో రెండో డివిజన్ రెండో డివిజన్ లో ప్రభుత్వ భూములు ఇరిగేషన్ భూమి కూడా పరిమిషన్ లేకుండా ఇష్టారాజ్యంగాలేఔట్లు వేసి ప్రజలకు అమ్మేస్తున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఇలానే చేశారు. ఆ పార్టీలో ఉండి వైసిపి ఓడిపోయిన తర్వాత మళ్లీ టిడిపిలోకి చేరారు. వీళ్ల యొక్క ఆస్తులను కాపాడుకోవడానికి ఏ పార్టీ అధికారం ఉంటదో ఆ పార్టీలో ఉంటూ ప్రభుత్వ సొమ్మును దోచేస్తున్నారు. ఈ లేఔట్ వేసే వాళ్లలో ముఖ్యంగా రమేష్ రెడ్డి, శేషయ్య, బాలాజీ,పొలం రెడ్డి వెంకటేశ్వం రెడ్డి,అనే వ్యక్తి అలానే మరి కొందరు ఉన్నారు. వీళ్ళందరి పైన మున్సిపల్ శాఖ, కలెక్టర్దృష్టి సారించి తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, పముజుల వెంకటేశ్వర్లు, మస్తాన్, కరీముల్లా పాల్గొన్నారు.

నాణ్యత లేకుండా పనులు చేస్తే విచారణ జరిపిస్తాం: సోమిరెడ్డి

-రెండు బ్రిడ్జిలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు కాంట్రాక్టర్లు నాణ్యత లేకుండా పనులు జరిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హెచ్చరించారు. శనివారం మనుబోలు పంచాయితీ యాచవరం గ్రామంలో మనుబోలు చెరువు సప్లై ఛానల్ కింద సుమారు 40 లక్షలతో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే ఎవరిని ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించారు. నాణ్యత తో పనులు చేసే వారిని ప్రోత్సహిస్తామని నన్నెత లేకుండా అని చేసే వారిపై చర్యలు తీసుకుంటామని ఇచ్చారు. అదేవిధంగా వెంకన్నపాలెం నుండి కొలనుకుదురు వరకు నాలుగు కోట్ల రూపాయలతో రోడ్డు మంజూరు చేశామని త్వరలో టెండర్లు పిలిచి రోడ్డు ప్రారంభిస్తామని అన్నారు. దీంతోపాటు కట్టువపల్లి రోడ్డు కూడా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు కట్టువపల్లి గ్రామంలో సుమారు 70 లక్షలతో నిర్మించనున్న వంతెన కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు:గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, వద్ది నేని మస్తాన్ నాయుడు ,సాని వెంకటరమణయ్య, బొమ్మి సురేంద్ర, నందగోపాల్ రెడ్డి, తిక్కవరపు శ్రీధర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నూనె లక్ష్మయ్య, మల్లికార్జున్ రెడ్డి, దండుశేఖర్ రెడ్డి, చలగిరి ప్రసాద్, అడపాల శివ కుమార్ రెడ్డి, వింటోటి భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రావు, పూండ్ల రామ్మోహన్ రెడ్డి, అమీర్ బాషా, అల్లాబాష ,సునీల్ రెడ్డి, రామిరెడ్డి, పి. అశోక్, సుమన్ తేజ, అధికారులు తాహసిల్దార్ సుబ్బయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ డిఈ అనిల్, వేమారెడ్డి, పంచాయతీ రాజ్ డిఇ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ కార్తీక్, ఎస్సై రాకేష్, సిబ్బంది మధు ,మాధవరావు, మనీ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి బాబుతోనే

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమవుతుందని టిడిపి తిరుపతి పార్లమెంటు గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని బ్రహ్మదేవుని పంచాయితీలో ఆయన ముందస్తు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పంచాయితీ టిడిపి నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఒకరోజు ముందుగా పింఛన్లను పంపిణీ చేసిన ది లేదని, ఇది ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యపడుతుందని ఆయన గుర్తు చేశారు. సెప్టెంబర్ ఒకటవ తేదీన సెలవు కావడంతో ఉద్యోగులు ఇబ్బంది పడకుండా ముందు రోజే పింఛన్ల కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. ఇచ్చిన మాట కట్టుబడి వృద్ధాప్య పింఛన్లను 4,000 రూపాయలు క్రమం తప్పకుండా ఇస్తున్నరని ఆయన తెలిపారు. రాష్ట్రం ఆర్థిక నోటులో ఉన్న అప్పులు చేయకుండా ప్రతినెల పింఛన్ల తో పాటు ఉద్యోగస్తులకు జీతాలు కూడా ఒకటో తేదీన అందిస్తున్న ఘనత చంద్రబాబు దేనిని ఆయన తెలిపారు. అలాగే అన్ని రంగాలు అభివృద్ధికై ఒక ప్రణాళిక పద్ధతిగా ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవుని కమిటీ నాయకులు ఆలూరు విష్ణువర్ధన్ రావు, కొత్తపల్లి మహేష్ కుమార్, పి స్వపరెడ్డి దయాకర్ రెడ్డి, దాసరి శ్రీనివాసులు, ఉప్పల ప్రసాద్, తంబి రంగయ్య పాల్గొన్నారు.

చేపలవేట నిషేధం ఎత్తివేత

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలం సోమశిల జలాశయంలో జూలై నుంచి ఆగస్టు 31 వరకు చేపలు వేట నిషేధం విధితమే సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి చేపల వేట నిషేధం ఎత్తివేస్తున్నట్లు మత్స్యశాఖ సంచాలకులు శ్రీనివాసరావు శనివారం తెలిపారు. జలాశయంలో చేపల వేట సాగించేవారికి లైసెన్స్ తప్పని సరిగా ఉండాలని లేకపోతే చర్యలు తప్పు అని తెలిపారు. నిషేధం సమయంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

సాగరంలో 94 శాతం పింఛన్లు పంపిణి పూర్తి

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలంలోని 16 సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు 94 శాతం పెన్షన్లు పూర్తి చేసినట్లు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ మధుసూదన్ రావు పేర్కొన్నారు. అనంతరం పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి మండలంలో శనివారం సాయంత్రానికి 5000 మందికి పెన్షన్లు పంపిణీ చేశామని ఆయన అన్నారు. పెన్షన్ అందని లబ్ధిదారులకు రెండో తేదీ సచివాల సిబ్బంది ఇంటికి వచ్చి పంపిణీ చేస్తారని ఆయన అన్నారు. సచివాలయ సిబ్బంది ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి పెన్షన్ పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

రైతన్నలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే కాకర్ల

ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఉదయగిరి: రైతన్నలకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి ఎంత దూరమైనా వెళ్తానని స్థానిక శాసనసభ్యులు కాగల సురేష్ పేర్కొన్నారు శనివారం వింజమూరు మండల పరిధిలోని ఊటుకూరు గ్రామపంచాయతీ ఆర్ బి కే కార్యాలయం నందు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బాంధవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో రైతులకు అన్ని విధాల లబ్ధి చేరిందని రైతన్నలకు మంచి రోజులు వచ్చాయని అన్నారు రైతన్నలకు అండగా ఉంటానని వారి కోసం ఎంత దూరమైనా వస్తానని వారి కష్టసుఖాల్లో పాలుపంచు కుంటానని రైతన్న లేకపోతే మనం లేమని వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. త్రీ ఎఫ్ ఆయిల్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ వారి సౌజన్యం తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏజీఎం సూర్యనారాయణ మేనేజర్స్ సాయిరాం సాయి కృష్ణ తేజ ఉద్యాన శాఖ డిహెచ్ఓ సుబ్బారెడ్డి పిడి ఏపీ ఎమ్ఐపి డిపిఓ హెచ్ఓ లు పాల్గొన్నారు. రైతులకు పామాయిల్ సాగుకు కంపెనీ మరియు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న రాయితీల గురించి వివరించారు. పామాయిల్ సాగు చేస్తే మంచి దిగుబడులు వస్తున్నాయని రైతు రాజు కావాలంటే ఉద్యాన పంటల వైపు రైతులు మగ్గుచూపాలని తెలిపారు. మెట్ట ప్రాంత రైతులకు పామాయిల్ సాగు ఒక వరమని దీని ద్వారా సుమారు 50 సంవత్సరాలు వరకు ఆదాయం వస్తుందని తెలియజేశారు. కనుక ప్రతి రైతు పామాయిల్ సాగు చేయాలని తెలియజేశారు. అనంతరం ఊటుకూరుకు చెందిన నరేంద్ర అనే రైతు పొలంలో పామాయిల్ మొక్కను ఎమ్మెల్యే చేతుల మీదగా నాటారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లికార్జున సర్పంచ్ రొడ్డ వెంగమ్మ వనిపెంట సుబ్బారెడ్డి జూపల్లి రాజారావు మద్దినేని నాగేశ్వరరావు మద్దినేని నరేంద్ర ఎస్.కె మహబూబ్ బాషా రైతులు తదితరులు ఉన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన నాయకులు



విశాలాంధ్ర -ఉలవ పాడు : మండలంలోని కరేడు గ్రామంలో టిడిపి సీనియర్ నేత సుంకర చెంచు రామిరెడ్డి పంచాయతీ కార్యదర్శి భాస్కర్ శనివారం 6 గంటల నుంచి జోరు వానని లెక్కచేయకుండా ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెంచు రామిరెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారుల కూటమి ప్రభుత్వంకు వారి ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తోంది అన్నారు. ఒకరు రోజు ముందే పింఛన్ అందించిన కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.